# 12

# సిద్ధపాటు యొక్క విలువ

## (యోహాను 16)

*"మీరు అభ్యంతరపడకుండవలెనని యీ మాటలు మీతో చెప్పుచున్నాను. వారు మిమ్మును సమాజమందిరములలోనుండి వెలివేయుదురు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవ చేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. వారు తండ్రినిని నన్నును తెలిసికొనలేదు గనుక ఈలాగు చేయుదురు. అవి జరుగు కాలము వచ్చినప్పుడు నేను వాటిని గూర్చి మీతో చెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొనులాగున యీ సంగతులు మీతో చెప్పుచున్నాను; నేను మీతో కూడ ఉంటిని గనుక మొదటనే వీటిని మీతో చెప్పలేదు. ఇప్పుడు నన్ను పంపిన వానియొద్దకు వెళ్ళుచున్నాను – నీవు ఎక్కడికి వెళ్లుచున్నావని మీలో ఎవడును నన్నడుగుటలేదు. గాని నేను ఈ సంగతులు మీతో చెప్పినందున మీ హృదయము దుఃఖముతో నిండయున్నది. అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీ యొద్దకు రాడు; నేను వెళ్లిన యెడల ఆయనను మీయొద్దకు పంపుదును" (1–7 వచనాలు).*

మేడగదిలో అపొస్తలులతో యేసు చర్చలు జరుపే ఉద్దేశము వారికి కలుగబోవు కఠినమైన వాస్తవాలను ఎదుర్కొనుట వారిని సిద్ధపరచడమైయుండెను. ఈ దినాలలో తరచుగా ఉపయోగించు మాటల శ్రేణిలో ఆయన మాటలు ఉండెను: "ముందు హెచ్చరించుటకు ముందుగా ఆయుధములను ధరించుటయే. తరువాత రోజు, అపొస్తలుల ధైర్యము పరీక్షింపబడవచ్చును, కాని అది తర్వాతి కొద్ది సంవత్సరములు అలాగే ఉంటుంది. వెనువెంటనే మరియు దీర్ఘకాలపు ప్రోత్సాహము వారికి కావలసియుండెను. యేసు యొక్క మరణము మరియు పునరుత్థానము లోకమును మార్చును మరియు మొత్తముగా అపొస్తలులు వేరొక పనిలో ఉంటారు. ఈ సంగతులు జరిగినప్పుడు అపవాది క్రైస్తవ్యమును నాశనము చేయుటకు క్రొత్త ప్రయత్నము చేశాడు (ప్రకటన 12:17), అపొస్తలులు ఎదురుచూడని నాయకత్వపు స్థానానికి వారు ఉంచబడతారు.

అపొస్తలులకు యేసు మాటలు భంగపరుస్తాయని మరియు భ్రమపరుస్తాయని ఆయనకు తెలుసు. ఈ సత్యముతో సంబంధములేకుండ అపొస్తలుల వెంటనే ఎదుర్కొనవలసిన చీకటి దినాలకొరకు వారిని సిద్ధపరచవలసియుండెను. ఆయన తండ్రియొద్దకు వెళ్ళుచున్నానని చెప్పినది వారి హృదయములలో దుఃఖమును నింపినదని ప్రత్యేకముగా ఆయనకు తెలుసును, కాని వారితో ఈ నిష్కపటమైన చర్చ అవసరమైయుండెను.

ఆయన ఏమి చెప్పాడో అది సిద్ధపరచుటయొక్క ప్రాముఖ్యతను గొప్ప చేస్తుంది. ఏ క్రైస్తవుడు చీకటి దినాలకు సిద్ధపడకుండ ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించకూడదనే ఉదాహరణ ద్వారా ఆయన మనకు గుర్తుచేస్తున్నాడు. ఆయన మాటలను మన "backdrop"గా ఉపయోగించుచు తగిన సిద్ధపాటు విశ్వాసపు నిర్మాణం ఎందుకు చేస్తుందో మరియు విశ్వాసమును బలపరచుతుందో చూద్దాము.

## బలపరచుట లేదా సహాయము చేయుట

*మొదట, రాబోవు కష్టకాలములలో సిద్ధపాటు మనకు పునర్బలమునిస్తుందని మనము కనుగొంటాము.* అపొస్తలులతో ఆయన ఈ సంభాషణను చేసి కష్టములు కల్గినప్పుడు వారు రోషము తెచ్చుకుంటారని చెప్పాడు.

> "మీరు అభ్యంతరపడకుండవలెనని యీ మాటలు మీతో చెప్పుచున్నాను. వారు మిమ్మును సమాజమందిరములలోనుండి వెలివేయుదురు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవ చేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. వారు తండ్రినిని నన్నును తెలిసికొనలేదు గనుక ఈలాగు చేయుదురు" (16:1–3).

రాబోవు దినములలో వారు హింసజ్వాలలను ఎదుర్కొనప్పుడు – అది వారు ప్రేమించినవారినుండి బహిష్కారము పొందినప్పుడు లేదా అతిభక్తిగలవారి తప్పు మార్గముపట్టించిన వారిచేతిలో చనిపోయినప్పుడు – యేసు వారికి అందించియుండిన మాటలు వారిని "అభ్యంతరమునుండి కాపాడుతాయి." "అభ్యంతరము" అను పదము (*skandalizo*) అనగా ఒకని కోపపు అనుభవమును ఒకరు అనుభవించు లేదా చెప్పబడినదానికి లేదా చేయబడినదానికి విస్మయముచెందుట. అది 6:61లో ఆయన ఉపయోగించిన అదే పదము. యోహాను యిలా చెప్పాడు, "యేసు తన శిష్యులు దీనిని గూర్చి సణుగుకొనుచున్నారని – తనకుతానే యెరిగి వారితో ఇట్లనెను – దీనివలన మీరు *అభ్యంతరపడుచున్నారా?*" (నొక్కి చెప్పింది నాది.)

శోధనలు వచ్చినప్పుడు, వారు ధైర్యము విడువకుండునట్లు, యేసు అపొస్తలులకు కావలసిన సమాచారమును ఇచ్చుచుండెను. భవిష్యత్తులో కష్టాలుభాగముగా ఉంటాయని వారు గుర్తించుటకు యేసు వాటిని వారికొరకు పటముగా వారికి ఉంచాడు.

అదే వాస్తవము మనకొరకు నిలిచియున్నది. 2 తిమోతి 3:12 ప్రకారము ప్రతి క్రైస్తవునికి హింసింపబడుట అనేది ఒక యుద్ధముగా జీతమును పొందవలసియుంది. శోధనలు ఎదురైనప్పుడు మనము అభ్యంతరపడకూడదు, లేఖనములు మనలను హెచ్చరించు ప్రకారము ముందు కాలములో అవి వచ్చుచున్నవి. దేవుని వాక్య ధ్యానము మనకు పునర్బలనము నిచ్చుటవలన ఈ శోధనలు మనలను బలపరచుతాయి మరియు మనలను అభ్యంతరపెట్టవు.

## జ్ఞాపకము

*రెండవది, గత కాలపు దీవెనలను జ్ఞాపకము చేయుటకు సన్నాహము మనలను ఒక స్థానంలో ఉంచునని మనము చూడగలము.* రాబోవు ఈ కష్టములను గురించి చెప్పి ఆయన వారియొద్ద ఉన్నప్పుడు వారిని ఎలా కాపాడాడో దానిని ఒక రోజున జ్ఞాపకము చేసుకుంటారని చెప్పాడు. ఆయన యిలా చెప్పాడు,

> అవి జరుగు కాలము వచ్చినప్పుడు నేను వాటిని గూర్చి మీతో చెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొనులాగున యీ సంగతులు మీతో చెప్పుచున్నాను; నేను మీతో కూడ ఉంటిని గనుక మొదటనే వీటిని మీతో చెప్పలేదు. ఇప్పుడు నన్ను పంపిన వానియొద్దకు వెళ్ళుచున్నాను నీవు ఎక్కడికి వెళ్లుచున్నావని మీలో ఎవడును నన్నడుగుటలేదు. గాని నేను ఈ సంగతులు మీతో చెప్పినందున మీ హృదయము దుఃఖముతో నిండియున్నది (16:4–6).

యేసు ఆయన మరణనకు ముందుగా ఆయనకొరకు మరియు వారికొరకు ఏమి దాచియున్నదో చెప్పుటకు ఆయన ఎదురు చూచియున్నాడో అపొస్తలులు జ్ఞాపకము చేసుకుంటారు. ఈ సమయం వరకు అలాంటి కష్టములో ఆయన వారికి కేడెముగా ఉండి యున్నాడు. భవిష్యత్ వలన వారు చెరుపబడాలని కాక వారు అపొస్తలులు అవ్వాలని కోరి వారిని ఆయన సిద్ధపరచుచుండెను. తర్వాత, కష్టాలు వారిమీద మోపబడినప్పుడు, ఆయన వారి మధ్యన ఉండినప్పుడు ఎలా రక్షించాడో వారు జ్ఞాపకం చేసుకుంటారు.

సరైన సిద్ధపాటును భవిష్యత్తుకొరకు చేసినప్పుడు, ఏమి జరిగినదో దానిని చూస్తూ మనము ఆనందించే అవకాశము కల్గియుంటాము. మనము ఏవిధముగా సిద్ధపరచబడ్డామో లేదా మంచిదైన మరియు ఎక్కువ ఉపయోగపడే పాత్రను రేపు పోషించుటకు మనము ఎలా పథకము చేశామో మనము జ్ఞాపకం చేసుకోగలము. ఈ వెనుకకు చూచునది మన హృదయమును దీవించును.

ఈ క్రీస్తు మాటల మీద కట్టుకుంటూ, మనము ఈ విధముగా చెప్పగలము, "ఒకడు ఎప్పుడైనా అతడు కఠినమైన మరియు ఆవశ్యముగా అడిగే భవిష్యత్తు ఎదురైనప్పుడు ఉదారమైన మరియు కృపగల గతమును వెనుకకు చూచి దీవించబడతాడు" నా తండ్రి తన భౌతికమైన సమస్యలు చాలా తీవ్రమైనదని తెలుసుకోవడం ప్రారంభించినప్పుడు ఆయన వాటిలో నిలబడలేకపోవచ్చు. ఆయన నాకు యిలా చెప్పాడు, "నేను మంచి జీవితమును జీవించియున్నాను, నేను గతంలో జీవించి ఆనందించిన దానికి చాలా కృతజ్ఞుడను" ఆయన వెనుకకు తిరిగి జ్ఞాపకం చేసుకోవడంవల్ల ఆయన ఆదరణ మరియు బలమును పొందాడు. అపొస్తలులు దీనికి వేరుగాలేరు. కష్ట దినములలో సహితము, విసుగుచెందే హింసలో, యేసు ఎలా కృపకలిగియున్నాడో అనే వారి జ్ఞాపకము వారికి అందించబడియుండెను.

## సిద్ధపాటు

*మూడవది, మనకొరకు ఎదురుచూచు మంచి విషయములకు సిద్ధము స్పష్టమైయున్నది.* వారు పరిశుద్ధాత్మను పొందుటకు యేసు తను వెళ్ళిపోవాలని తన అపొస్తలులకు చెప్పాడు. ఆయన యిలా చెప్పాడు, "అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్ళిపోవుటవలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళనియెడల ఆదరణ కర్త మీయొద్దకు రాడు; నేను వెళ్ళినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును" (16:7).

యేసు దేవుని ప్రణాళికను ఈ అపొస్తలులకు తెలియ చేయుచుండెను. అది ప్రభావముగల మరియు దూరము చేరు ప్రణాళికయయ్యుండెను. అవును, బాధ మరియు హింస ముందు ఉంచబడెను. వారి భవిష్యత్తు వివిధ రకములై జీవితము మరియు వివిధములైన అభ్యంతరములలో ఉంచబడెను; కాని ఒక గొప్ప అద్భుతమైన "ప్రయోజనము" కూడ వారిదౌతుంది – పరిశుద్ధాత్మ.

దేవుడు ఎల్లప్పుడు మనకంటె ముందు వెళ్తాడని మనము జ్ఞాపకము చేసుకుందాము. మనము ఎక్కడికి వెళ్ళాలో చెప్పడం మరియు మనము ఏమి చేయాలో చెప్పడం మాత్రమే కాదు కాని మనము ఎక్కడ అవసరమో అక్కడ ఉండుటకు మనలను నడిపించడం మరియు మనము ఏమి చేయాలో దానిని చేయుటకు అధికారమిస్తాడు. మనం రేపటికి సిద్ధపడితే, దేవుడు ముందుగానే అక్కడ తన సన్నాహములలో మన రాకకొరకు అక్కడ ఉండి మరియు

దాని సిద్ధపరచిన పాత్రలు స్వీకరించుటకు మనకొరకు ఎదురుచూస్తుంటాడు. ఆయన మనలను పరిస్థితులకొరకు సిద్ధపరచుట మాత్రమే గాక, పరిస్థితులను కూడ మనకొరకు సిద్ధపరచుతాడు.

అపొస్తలులు ఈ గొప్ప ఒత్తిడి సమయమున, పరిశుద్ధాత్మను వారి హృదయములలో నింపుటవలన యేసు వారి హృదయములో సంతోషమును ఉంచాడు. వారికి బోధింపబడిన సమస్తమును ఆత్మ శక్తి వారికి జ్ఞాపకమునకు తెచ్చును మరియు వారి హృదయములలో వారు తెలుసుకొనవలసిన నూతన సత్యములను ఉంచును మరియు బోధించును (14:26). ఈ అపొస్తలులకు ఈ వాగ్దానములు తిరిగి అభయమిచ్చుచున్నవి, మరియు అవే వాస్తవములను మనకు తిరిగి ఎలా అభయమిస్తున్నవి! మనము రేపటి గురించి ఎందుకు వ్యాకులము చెందాలి? దేవుడు మనతో దానిలోనికి నడుస్తాడని మనకు తెలుసు, మరియు ఆయన ఇంతకు మునుపే అక్కడుండి మనకొరకు పనిని ప్రారంభిస్తాడని మనకు తెలుసు. ఆయన కార్యము వ్యక్తం చేయుటకు మన గురించి ఎదురుచూస్తుంటాడు?

## ముగింపు

యేసు, సంపూర్ణమైన నాయకుడిగా, అపొస్తలులను క్రైస్తవ్యమును స్థాపించు పాత్రలలో సంపూర్ణముగా సన్నాహము చేశాడు. గొప్ప పంతమునకు ఎదురుచూచుట యేసు ఆరోహణుడైన తర్వాత ప్రారంభపు సంవత్సరములకంటె అది మనకు కష్టము. సంప్రదాయము (యూదా లెక్కింపబడలేదు మరియు మత్తీయ లెక్కింపబడెను) పదకొండు మంది అపొస్తలులు ఉగ్రమైన మరియు, అనుమానం లేదు బాధకరమైన మరణములు పొందారని సంప్రదాయము మనకు చెప్తుంది. యోహాను సహితము, ముసలితనంవలన చనిపోయాడని మనము భావిస్తాము, ఆయన యిలా చెప్పగలిగాడు "మీ సహోదరుడను, యేసునుబట్టి కలుగు శ్రమలలోను రాజ్యములోను సహనములోను పాలివాడునైన యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తము యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని" (ప్రకటన 1:9).

అపొస్తలులకు కలుగబోవువాటన్నిటిని ఎదుర్కొనేలా యేసు వారిని ఎలా సిద్ధపరిచాడు? వారు అభ్యంతర పడకుండ వారి మనస్సులను బలపరిచాడు; వారి హృదయములను జ్ఞాపకము చేసుకొనునట్లు ప్రేరేపించాడు, మరియు ఆత్మలో వారు సేవచేయుటకు వారి ఆత్మలను సిద్ధపరచాడు. ఆయన మాటలకు విధేయులగుటవలన మనము అదే విధముగా రేపటికొరకు మనలను దేవుడు దేనికి సిద్ధపరచాడో దానికి మనము సిద్ధపడగలము.

---

*"నేనిప్పుడే ప్రాణార్పణముగా పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమైయున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమేకాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికందరకిని అనుగ్రహించును" (2 తిమోతి 4:6–8).*